# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 07.03.2025 | 24 క్యారెట్లు 80,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:06

www.vishalabharati.com




12 నుంచి

## బడ్జెట్ సమావేశాలు

- వర్గీకరణ, బీసీ బిల్లులకు ఆమోదం
- 13 లేదా 15న రాష్ట్ర బడ్జెట్
- అనంతరం సీఎం నేతృత్వంలో ఢిల్లీకి అఖిలపక్షం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 12న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగంతో మొదలవుతాయి. అయితే సమావేశాలు ఎప్పటిదాకా కొనసాగుతాయనేది 13న జరిగే అసెంబ్లీ బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్ణయించనుంది. సచివాలయంలో గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయించినట్లు సమాచారం. తొలి రోజున గవర్నర్ ప్రసంగం ఉంటుంది. ఆ తర్వాత రోజు లేదా 15న రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ, స్థానిక సంస్థలు.. విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లులను అసెంబ్లీలో ప్రవేశ పెట్టి.. చర్చించి ఆమోదిస్తారు. బీసీ రిజర్వేషన్‌ను పెంచుకునేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలంటూ

..మిగతా 2 లో

# బీసీలకు 42% కోటా



- విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో అవకాశం
- ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం
- రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో మూడు బిల్లులు
- ఎస్సీ వర్గీకరణ బిల్లుకూ గ్రీన్‌సిగ్నల్
- ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ ఫ్యూచర్ సిటీ
- 30వేల ఎకరాల్లో అభివృద్ధి
- నాగార్జునసాగర్ – శ్రీశైలం రోడ్ల మధ్యలో ఏర్పాటు
- 10,954 గ్రామ పరిపాలన అధికారుల నియామకం
- టీటీడీ తరహాలోనే యాదగిరిగుట్టకూ ట్రస్టు బోర్డు
- తెలంగాణకు పర్యాటక పాలసీకి ఆమోదం
- మహిళా సంఘాల సభ్యుల వయసు 15 నుంచి 65
- రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రివర్గం నిర్ణయించింది. షెడ్యూల్డు కులాల (ఎస్సీ) వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై చట్టాలను రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మూడు ముసాయిదా బిల్లులకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుతోపాటు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం; విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి రెండు ముసాయిదా బిల్లులకు ఆమోద ముద్ర వేసింది. వీటిని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి, ఆమోదించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సుదీర్ఘంగా సమావేశమైన రాష్ట్ర కేబినెట్ ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశానంతరం

..మిగతా 2 లో



టన్నెల్‌లోకి

## కేరళ క్యాడవర్ డాగ్స్

- మృతదేహాలను గుర్తించేందుకు యత్నాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు.. సిద్ధమైన కన్వేయర్‌బెల్ట్


**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఎస్ఎల్‌బిసి సొరంగంలో కార్మికుల ఆచూకీ కోసం కేరళ నుంచి క్యాడవర్ డాగ్స్‌ను రప్పించారు. శుక్రవారం ఇవి టన్నెల్ లోపలికి వెళ్లనున్నాయి. మట్టిలోపల కూరుకుపోయిన జీవాలను క్యాడ్‌వర్ డాగ్స్ పసిగట్టనున్నాయి. పనులను స్వయంగా పర్యవేక్షించేందుకు ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది, కేరళ నుంచి వచ్చిన క్యాడవర్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి గురువారం సాయంత్రం టన్నెల్‌లోకి వెళ్లారు. కార్మికుల జాడ తెలసుకునేందుకు గత 13 రోజులుగా రెస్క్యూ టీంలు పని చేస్తున్నాయి. ఊట నీరు, మట్టి పేరుకుపోయి ప్రమాద స్థలం కాంక్రీట్‌గా మారింది. దీంతో మట్టిని వెలికి తీయడం కష్టంగా మారింది. టిబిఎం మిషన్ దగ్గర సొరంగం కూలుతుందనే భయంతో రోబో టెక్నాలజీతో కార్మికులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఎన్‌వీ రోబో టెక్నాలజీ

..మిగతా 3 లో

## బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు

- అందుకే పట్టభద్రుల అభ్యర్థి ఓటమి
- మంత్రులతో సీఎం రేవంత్ సమీక్ష
- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలపైనా చర్చ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి, మంత్రులు సుమారు గంటపాటు సమావేశమయ్యారు. ఇందులో ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చించినట్లు తెలిసింది. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ ఓటమిపై రాష్ట్ర మంత్రులు సమీక్ష జరిపారు. గురువారం కేబినెట్ భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి

..మిగతా 2 లో



## కిలో బంగారం స్మగ్లింగ్‌కు రూ. 1లక్ష

- ఏడాదిలో 30 సార్లు దుబాయ్ పర్యటన
- ప్రతి ట్రిప్‌లో రూ.13 లక్షలు లాభం
- పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు చెప్పిన కన్నడ నటి రన్య రావు

2 లో



## తెలంగాణలో అధికారం మాదే

- రాబోయేది బీజేపీ ప్రభుత్వమే
- కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎంకు కర్రు కాల్చి వాత పెట్టారు
- గాలి మాటలకు సమాధానం చెప్పాల్సిన పనిలేదు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- బీజేపీ ఆఫీసులో విజయోత్సవాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో బీజేపీకి తిరుగు లేదని, తాజాగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంతో ఆ విషయం మరోసారి రుజువు అయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పట్టభద్రులు ప్రభుత్వానికి,


..మిగతా 2 లో



## స్థానికులకే ఉపాధి, ఉద్యోగాలు

- 1500 కోట్లతో లెన్స్‌కార్ట్ పరిశ్రమ
- పరిశ్రమకు భూమి పూజ చేసిన మంత్రి శ్రీధర్‌బాబు
- భూములిచ్చిన రైతులను న్యాయం చేస్తామని హామీ

2 లో



## గోల్డ్ లోన్స్ ఇక చాలా కష్టం..

- కఠిన నిబంధనలకు ఆర్బీఐ ప్లాన్
- త్వరలో బ్యాంకులకు కీలక ఆదేశాలు

..మిగతా 2 లో

## లగచర్ల, హకీంపేట భూసేకరణకు బ్రేక్..

- స్టే విధించిన హైకోర్టు
- నోటిఫికేషన్ రద్దు చేస్తూ ఉత్తర్వులు
- తదుపరి విచారణ ఏప్రిల్ 7కు వాయిదా

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. సీఎం సొంత నియోజకవర్గంలో భూ సేకరణపై హైకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల,





హకీంపేటల్లో ఇండస్ట్రియల్ పార్కు భూసేకరణపై స్టే

..మిగతా 2 లో

## డీలిమిటేషన్‌పై అఖిలపక్ష సమావేశం

..మిగతా 2 లో

- అన్ని రాజకీయ పార్టీలకు ఆహ్వానం
- ఉత్తరాదికి సమానంగా దక్షిణాదికి ఎంపీ సీట్లు
- డిప్యూటీ సీఎం భట్టి, జానారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ



## నగరాల్లో నక్సలిజం

- వేగంగా విస్తరిస్తున్న అర్బన్ నెట్‌వర్క్
- కొన్ని పార్టీలు వారికి సపోర్ట్ చేస్తున్నాయి
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
07.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



# బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు

తరువాయి భాగం



ప్రత్యేకంగా మంత్రులతో సమావేశమయ్యారు. ఎన్నికలు జరిగిన తీరు, ఫలితాలు తదితర అంశాలపై చర్చ జరిగినట్టు తెలిసింది. లోక్‌సభ ఎన్నికల తరహాలోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ, బీఆర్ఎస్‌లు లోపాయికారీ ఒప్పందంతో వెళ్లినందునే కాంగ్రెస్ అభ్యర్థి ఓటమిపాలయ్యాడనే అభిప్రాయం వ్యక్తమైనట్టు సమాచారం. దీనితో పాటు ఎన్నికలు ఎదుర్కొన్న తీరులో ఎక్కడైనా లోపాలుంటే భవిష్యత్తులో సవరించుకోవాల్సి ఉంటుందని కొందరు సూచించినట్లు తెలిసింది. అలాగే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపైనా మంత్రులతో సీఎం రేవంత్ చర్చించినట్లు తెలుస్తోంది. మరోవైపు లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై కూడా మంత్రులతో రేవంత్‌రెడ్డి చర్చించారు.

# 12 నుంచి బడ్జెట్ సమావేశాలు

తరువాయి భాగం



కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించనున్నారు. అనంతరం సభకు ఒకటి, రెండు రోజులు విరామం ఇచ్చి.. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అఖిలపక్షం ఢిల్లీకి వెళ్లనుంది. ప్రధానిని కలిసి అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని ఇవ్వనుంది. సమావేశాలు పునఃప్రారంభమయ్యాక రాష్ట్ర బడ్జెట్‌పై చర్చ జరగనుంది. ఈ నెలఖరులోగా ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం లభించనుంది.

# బీసీలకు 42% కోటా

తరువాయి భాగం

రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివరాలు విలేకరులకు వెల్లడించారు.

**30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ..**

రాష్ట్రాన్ని మూడు సెక్టార్లుగా (కోర్, అర్బన్, రూరల్) విభజించిన ప్రభుత్వం.. రీజినల్ రింగు రోడ్డు వరకూ హెచ్ఎండీఏ ప్రాంతాన్ని విస్తరించాలని నిర్ణయించింది. దాదాపు 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఫ్యూచర్ సిటీ ప్రాంత అభివృద్ధి అథారిటీ (ఎఫ్‌సీడీఏ) ఏర్పాటు చేసింది. ''ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. 7 మండలాలు 54 గ్రామాల్లో ఎఫ్‌డీసీఏగా నిర్ణయించాం. నాగార్జునసాగర్ శ్రీశైలం రహదారి మధ్య ప్రాంతాన్ని ఫ్యూచర్ సిటీగా నిర్ణయించాం. ఫ్యూచర్ సిటీ కోసం ప్రత్యేకంగా 90 పోస్టులు మంజూరు చేశాం. హెచ్ఎండీఏను కూడా భారీగా విస్తరించాలని నిర్ణయించాం. 11 జిల్లాలు 104 మండలాలు, 1355 గ్రామాలతో హెచ్ఎండీఏ విస్తరణ చేపడతాం. దీని పరిధిలో కొత్తగా 332 రెవెన్యూ గ్రామాలు ఏర్పాటు చేస్తాం'' అని మంత్రి పొంగులేటి తెలిపారు.

**చిక్కులు తలెత్తకుండా ఎస్సీ వర్గీకరణ బిల్లు**

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీల వర్గీకరణ చేపట్టడానికి ఏర్పాటు చేసిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ గత నెల 3న సమర్పించిన తొలి విడత సిఫారసులపై వివిధ వర్గాల నుంచి 71 విజ్ఞప్తులు వచ్చాయని పొంగులేటి తెలిపారు. ఈ విజ్ఞప్తులను పరిష్కరించిన అనంతరం తాజాగా కమిషన్ సమర్పించిన నివేదికను బిల్లు రూపంలో శాసనసభలో ప్రవేశపెట్టాలని మంత్రివర్గం నిర్ణయించిందని చెప్పారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా బిల్లును రూపొందించామన్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు కొత్త బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో.. 37 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు 2017లో సభలో ప్రవేశపెట్టిన బిల్లును వెనక్కి తీసుకోవాలని నిర్ణయించినట్టు పొన్నం ప్రభాకర్ వివరించారు.

**టీటీడీ తరహాలో యాదగిరి గుట్ట బోర్డు**

'తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు తరహాలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బోర్డు ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇందుకోసం తెలంగాణ చారిటబుల్ అండ్ హిందూ రెలిజియస్ ఇనిస్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్ యాక్ట్ 1987ను సవరించాలని నిర్ణయించాం. తెలంగాణ పర్యాటక పాలసీ-2025ని మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్ర వ్యాప్తంగా 27 ప్రత్యేక పర్యాటక కేంద్రాల అభివృద్ధికి నిర్ణయం తీసుకున్నాం. పర్యాటక విధానంతో వచ్చే 5 ఏళ్లలో రూ.15వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా నిర్ణయాలు తీసుకున్నాం..' అని పొంగులేటి తెలిపారు. అలాగే 'మేలో జరగనున్న మిస్ వరల్డ్ - 2025 పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. 140 దేశాల నుంచి హాజరుకానున్న అతిథులకు ఎక్కడా లోటు జరకుండా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించాం..' అని చెప్పారు.

**మహిళా గ్రూపుల్లో సభ్యుల అర్హత వయసు పెంపు**

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న చిత్తశుద్ధితో ఇందిరా మహిళా శక్తి మిషన్ కింద 'ఇందిరా మహిళా శక్తి పాలసీ2025'ని క్యాబినెట్ ఆమోదించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఎలాంటి భద్రత, సహాయాన్ని అందించారో అదే మాదిరిగా ఇప్పుడు వారి అభివృద్ధి కోసం



పాలసీని తెస్తున్నామన్నారు. ''గతంలో గ్రామీణ ప్రాంత మహిళా సంఘాలను సెర్ప్ కింద, పట్టణ ప్రాంత మహిళా సంఘాలను మెప్మా కింద పెట్టారు. ఇకపై రాష్ట్రంలో ఈ మహిళా సంఘాలన్నీ ఒకే గొడుగు కింద ఉండాలని నిర్ణయించడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి గ్రూపుల్లో గతంలో 60 ఏళ్లకే సభ్యులకు రిటైర్మెంట్ ఉండేది. దీనిని 65 సంవత్సరాలకు పొడిగించాం. గతంలో 18 ఏళ్లు నిండినవారికే సభ్యులుగా చేరే అవకాశం ఉండేది. ఇప్పుడు దీనిని 15 ఏళ్లకు కుదించాం. అంటే... 15 ఏళ్ల నుంచి 65 ఏళ్ల మధ్య వయసువారు మహిళా శక్తి గ్రూపుల్లో సభ్యులుగా ఉండొచ్చు'' అని వివరించారు.

**10,954 పోస్టుల భర్తీ...**

రాష్ట్రంలోని 10,954 రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులను నియమించాలని నిర్ణయం తీసుకున్నాం. గతంలోని వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థలో యోగ్యులైన వారందరినీ తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు.

# కిలో బంగారం స్మగ్లింగ్‌కు రూ.1 లక్ష

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

బంగారం స్మగ్లింగ్ కేసులో అరెస్టైన కన్నడ నటి రన్య రావు గురించి కీలక విషయాలు బయటకు వస్తున్నాయి. ఏడాదిలో ఆమె 30 సార్లు దుబాయ్‌కు వెళ్లినట్లు తెలిసింది. ఒక్కో ట్రిప్‌లో ఆమె కిలోల కొద్దీ బంగారాన్ని భారత్‌కు తీసుకొచ్చినట్లు సమాచారం. కిలో బంగారం స్మగ్లింగ్‌కు ఆమెకు లక్ష రూపాయలు వరకు ముట్టేదని తెలిసింది. అలా ఒక్కో ట్రిప్‌లో ఆమె రూ.12 లక్షల నుంచి రూ.13 లక్షల వరకు ఆర్జించినట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించినట్లు తెలిసింది. బంగారాన్ని స్మగ్లింగ్ చేయడానికి రన్య రావు మాడిఫైడ్ జాకెట్లతో పాటు బెల్ట్‌లను ఉపయోగించేదని సమాచారం. విమానాశ్రయంలో తనిఖీల నుంచి ఆమెను ఓ కానిస్టేబుల్ తప్పించేవారని తెలిసింది. ఈనెల 3న డిపార్ట్‌మెంట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు రన్య రావును అదుపులోకి తీసుకున్నప్పుడు మాడిఫైడ్ జాకెట్‌లోనే బంగారాన్ని గుర్తించారు. బెంగళూరు విమానాశ్రయంలో ఆమెను డీఆర్ఐ అధికారులు అదుపులోకి తీసుకున్నప్పుడు తాను ఐపీఎస్ కుమార్తెనని చెప్పినట్లు సమాచారం.

# లగచర్ల, హకీంపేట భూసేకరణకు బ్రేక్..

తరువాయి భాగం

విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. వికారాబాద్ జిల్లాలో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ ప్రక్రియను నిలిపివేస్తూ హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేటలో 351.10 ఎకరాలు, లగచర్లలో 110.32 ఎకరాల భూసేకరణకు గతేడాది నవంబరులో జారీచేసిన భూసేకరణ నోటిఫికేషన్‌ల అమలును నిలిపివేస్తూ ఆదేశాలు జారీచేసింది. పూర్తివివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్, లగచర్ల డివిజన్ ఆర్డీవో, దుద్యాల తహసీల్దార్, టీఎస్ఐఐసీలకు నోటీసులు జారీచేస్తూ, తదుపరి విచారణను ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు భూసేకరణ ప్రక్రియలో ముందుకెళ్లరాదని స్పష్టం చేసింది. భూసేకరణ నోటిఫికేషన్లను సవాలు చేస్తూ కుమ్మరి శివకుమార్, పి.గోపాల్‌నాయక్, మరో 14 మంది హైకోర్టులో పిటిషన్లు దాఖలుచేశారు. దీనిపై జస్టిస్ జె.శ్రీనివాసరావు గురువారం విచారణ చేపట్టి ఈ ఆదేశాలు జారీచేశారు. అంతకుముందు పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు బి.ఎస్.ప్రసాద్, వి.రఘునాథ్‌లు వాదనలు వినిపించారు. ''భూసేకరణ ఎందుకు చేపడుతున్నారు? ఎంత భూమి అవసరం? అనే వివరాలేవీ నోటిఫికేషన్‌లో లేవు. సామాజిక ప్రభావ అధ్యయనం, ప్రజాభిప్రాయ సేకరణ, మార్కెట్ విలువ తదితరాలను నిర్ధారించకుండానే ప్రక్రియ చేపట్టారు. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా చేపట్టిన ఈ ప్రక్రియను నిలిపివేయాలి'' అని కోరారు.

**రైతుల ఆందోళన..**

లగచర్లలో తొలుత ఫార్మాసిటీ కోసం ప్రభుత్వం భూసేకరణ తలపెట్టింది. దీంతో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. భూసేకరణ కోసం గతేడాది నవంబర్ 11న లగచర్లకు వెళ్లిన కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులపై దాడి జరిగింది. ఏకంగా కలెక్టర్‌పై దాడి చేసిన ఘటన పెద్ద ఎత్తున దుమారం చెలరేగింది. పలువురుని అరెస్టు చేసి జైలుకు కూడా తీసుకెళ్లారు. అనంతరం ఈ ఘటనపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయడంతో వెనక్కు తగ్గిన ప్రభుత్వం ఫార్మా సిటీ కోసం భూసేకరణ రద్దు చేసింది.





# డీలిమిటేషన్‌పై అఖిలపక్ష సమావేశం

- అన్ని రాజకీయ పార్టీలకు ఆహ్వానం
- ఉత్తరాదికి సమానంగా దక్షిణాదికి ఎంపీ సీట్లు
- డిప్యూటీ సీఎం భట్టి, జానారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం భట్టి, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్షం ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ''కేంద్ర ప్రభుత్వం దురాలోచనతో లోక్‌సభ నియోజక వర్గాలను పునర్విభజన చేయాలని అనుకుంటోంది. ఉత్తరం, దక్షిణం అనే భావనతో దక్షిణాదికి నష్టం చేయాలని యోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఆలోచనపై చర్చించాలని, పునర్విభజనను పక్కాగా చేపట్టాలన్న డిమాండ్‌తో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించాం. ఉత్తరాదికి లాభం చేకూరకుండా, దక్షిణాదికి నష్టం జరగకుండా చూడాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన. ఇందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి జానారెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించాం'' అని మంత్రి పొంగులేటి తెలిపారు. ఉత్తరాదికి పెంచే దామాషా పద్ధతిలోనే దక్షిణాదికి కూడా సీట్లు పెంచాలంటూ డిమాండ్ చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

# గోల్డ్ లోన్స్ ఇక చాలా కష్టం..

- కఠిన నిబంధనలకు ఆర్బీఐ ప్లాన్
- త్వరలో బ్యాంకులకు కీలక ఆదేశాలు

విశాలభారతి, నేషనల్ బ్యూరో:



అత్యంత వేగంగా పెరుగుతున్న బంగారు రుణాల విషయంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. బంగారు రుణాలు ఇచ్చే క్రమంలో కఠినమైన ప్రక్రియను పాటించాలని, రుణాలు తీసుకునే కారణాలకు సంబంధించి స్పష్టమైన వివరాలను కస్టమర్ల నుంచి సేకరించాలని ఆర్‌బీఐ సూచించింది. గత కొన్ని వారాలుగా గోల్డ్ లోన్లు అత్యంత పెరుగుతున్న నేపథ్యంలో ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు రుణాలు తీసుకునే కస్టమర్ల క్రెడిట్ నేపథ్యం గురించి సరైన తనిఖీ చేయాలని, తనఖా పెట్టిన బంగారానికి సంబంధించి స్పష్టమైన సమాచారం తీసుకోవాలని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ప్రామాణిక నిబంధనలను బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు పాటించాలని, పరిమితి దాటి గోల్డ్ లోన్లు ఇవ్వకుండా చూసుకోవాలని ఆర్‌బీఐ భావిస్తోంది. ప్రధానంగా అనైతిక వ్యాపార పద్ధతులు, ఆర్థిక స్థిరత్వం దెబ్బతినకుండా ఉండేందుకు ఈ చర్యలు అవసరమని సూచించింది. డేటా ప్రకారం, గతేడాది సెప్టెంబర్ నుంచి బ్యాంకుల బంగారు రుణాలు 50 శాతం మేర పెరిగాయి. అన్‌సెక్యూర్డ్ రుణాలపై ఆర్‌బీఐ కఠిన నిబంధనలు విధించడం కూడా బంగారం రుణాలు పెరిగేందుకు కారణమయ్యాయి. దీనికి తోడు పసిడి ధరలు రికార్డు గరిష్టాలకు చేరడం కూడా ఈ వృద్ధికి కారణమయ్యాయి. ఈ క్రమంలోనే బ్యాంకుల గోల్డ్ లోన్ విభాగంలో పలు అక్రమ పద్ధతులను, బ్యాంకింగేతర సంస్థల పోర్ట్‌ఫోలియోలోనూ అవకతవకలను ఆర్‌బీఐ గుర్తించింది. కొన్ని బ్యాంకులు డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారాన్ని వేలం వేస్తున్నట్టు ఆర్‌బీఐ సమీక్షలో తేలింది. గత 1216 నెలల కాలంలో నిర్వహించిన ఆడిట్ ద్వారా నియంత్రణ లోపాలు కూడా ఉండటంతో ఆర్‌బీఐ చర్యలను ప్రారంభించింది.

# తెలంగాణలో అధికారం మాదే

తరువాయి భాగం

కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటి తీర్పు ఇచ్చారు అన్నారు. ప్రజలు బీజేపీ వైపే ఉన్నారు అనడానికి ఈ విజయమే నిదర్శనమన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదని ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో తేలిపోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయేనని ప్రజలు గుర్తించారని, అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాన్ని సైతం గెలుచుకోగలిగామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీలుగా గెలుపొందిన మల్క కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డిలతోపాటు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విజయోత్సవ సంబరాల్లో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయనను పార్టీ నేతలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగానూ, బేగంపేటలోని ఓ హోటల్‌లోనూ మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చేసిన విమర్శలపై స్పందిస్తూ.. సీఎం గాలి మాటలకు సమాధానం, సంజాయిషీ చెప్పుకోవాల్సిన అవసరం తనకు లేదని చెప్పారు. ''నా గురించి రేవంత్‌రెడ్డి ఇష్టారాజ్యంగా మాట్లాడారు. దానికి ప్రజలే సరైన జవాబు ఇచ్చారు. వారి తీర్పు కాంగ్రెస్ పార్టీకి, పాలనకు చెంపపెట్టు లాంటిది. దేశ చరిత్రలో ఇంతవరకు శాసనమండలి ఎన్నికల్లో ముఖ్యమంత్రులు ఎవరూ ప్రచారం చేయలేదు. ఇందుకు భిన్నంగా రేవంత్‌రెడ్డి మూడు బహిరంగ సభల్లో పాల్గొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు ముమ్మరంగా ప్రచారంలో పాల్గొన్నారు. అధికార పార్టీ రూ.కోట్లు ఖర్చు పెట్టినా విద్యావంతులు, మేధావులు, ఉపాధ్యాయులు భాజపాకు మద్దతు పలికారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఎన్నికల్లో స్పష్టమైంది. వారి ఆకాంక్షల మేరకు బీజేపీ పనిచేస్తుంది. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పట్టభద్రులు, రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తాం. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా బీజేపీ విజయం సాధిస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలైనా హామీలు నెరవేర్చలేదు. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, నిరుద్యోగులకు భృతి, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, దళితులకు రూ.12 లక్షలు, అమ్మాయిలకు స్కూటీలిస్తామన్న హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి. జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి'' అని కిషన్ రెడ్డి అన్నారు.

# నగరాల్లో నక్సలిజం

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

అడవుల్లో క్రమంగా అంతరిస్తున్న నక్సలిజం.. నగరాలు, పట్టణాల్లో వేగంగా వేళ్లూనుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు వారికి వత్తాసు పలుకుతున్నాయని ధ్వజమెత్తారు. గురువారం ఢిల్లీలో ఓ చానెల్ నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడారు. 'దేశంలో నక్సలిజం అంతిమ దశలో ఉంది. గతంలో 100 జిల్లాలు నక్సల్స్‌వల్ల తీవ్రంగా ప్రభావితమయ్యేవి. ప్రస్తుతం ఆ జిల్లాల సంఖ్య రెండు డజన్లకు తగ్గింది. క్షేత్రస్థాయిలో ప్రభుత్వం చేపట్టిన చర్యలవల్లే ఇది సాధ్యమైంది. ఒకవైపు అడవుల నుంచి నక్సలిజాన్ని క్రమంగా నిర్మూలిస్తుంటే.. మరోవైపు అర్బన్ నక్సలిజం నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోంది. ఇది కొత్త సవాళ్లు విసురుతోంది. గతంలో అర్బన్ నక్సల్స్‌ను వ్యతిరేకించిన ఒక పార్టీ.. ప్రస్తుతం వారిని వెనకేసుకొస్తోంది. అటువంటి పార్టీల నీడన వారు సురక్షితంగా ఉన్నారు. ఈ పార్టీల్లో అర్బన్ నక్సల్స్ గొంతులే వినిపిస్తున్నాయి. దీనిని బట్టి వారి మూలాలు ఎంతగా పాతుకుపోయాయో అర్థం చేసుకోవచ్చు' అంటూ కాంగ్రెస్ పార్టీపై మోదీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. మన సంస్కృతిని, అభివృద్ధిని అర్బన్ నక్సల్స్ వ్యతిరేకిస్తారని పేర్కొన్నారు. ఉగ్రదాడులు, స్లీపర్ సెల్స్ నుంచి దేశాన్ని కాపాడేందుకు తీవ్రంగా కష్టపడ్డామని, దీంతో ఉగ్రవాదులు అడ్రస్ లేకుండా పోయారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షలను చిదిమేసిందని, తమ ప్రభుత్వం వచ్చాక గత పదేళ్లలో మళ్లీ వారి ఆశలు చిగురించాయని ప్రధాని పేర్కొన్నారు.

# స్థానికులకే ఉపాధి, ఉద్యోగాలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఫోర్త్ సిటీతో పాటు మహేశ్వరం నియోజకవర్గంలో వచ్చే ప్రతీ పరిశ్రమలో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పిస్తామని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో డీసీపీ కార్యాలయం, లెన్స్ కార్ట్ పరిశ్రమ నిర్మాణానికి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కేఎల్ఆర్ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం మహేశ్వరం, కందుకూరు మండలాల్లో రూ. 12 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమవుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. లెన్స్ కార్ట్ పరిశ్రమ ఏర్పాటుకు 52 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందన్నారు. రూ.1500 కోట్ల పెట్టుబడితో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించే కళ్ల అద్దాల పరిశ్రమలో 1500 మందికి ఉద్యోగాలు వస్తాయని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. భూములిచ్చిన రైతన్నలకు ప్లాట్లు, పరిహారం, ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేస్తామని ఐటీ మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, టి యు ఎఫ్ డి డి చైర్మన్, డీ సీ సీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, పీసీసీ సభ్యులు దేపా భాస్కర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
07.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## ఇగ్నో నుండి డిగ్రీ నర్సింగ్ పట్టా అందుకున్న మల్లీశ్వరి




- అభినందించిన ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండలలోని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో నర్స్ గా సేవలు అందిస్తున్న మల్లీశ్వరి ఇగ్నో యూనివర్సిటీ నుండి బ్యాచులర్ ఆఫ్ సైన్స్ (నర్సింగ్) బుధవారం డిగ్రీ పట్టా అందుకున్నారు. మల్లీశ్వరి బాచిలర్ ఆఫ్ డిగ్రీ కిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ హైదరాబాద్ నందు ఉన్నత విద్యని అభ్యసించి, ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) ద్వారా టీఎస్పీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం చేతుల మీదుగా డిగ్రీ పట్టాని అందుకున్నారు. ఎప్పుడో వెనుకబడిన ఖమ్మం జిల్లా మారుమూల గ్రామం నుండి ఉద్యోగ రీత్యా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో "నర్స్" గా విశిష్ట సేవలు అందిస్తూ పలువురి మన్ననలు పొందింది. నర్సింగ్ లో ఎలాగైనా డిగ్రీ పట్టా పొందాలనే తలంపుతో ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీలో చేరి దూరవిద్య ద్వారా బీఎస్సీ (సైన్స్) నర్సింగ్ డిగ్రీ పట్టా అందుకున్నారు. పట్టా అందుకున్న మల్లీశ్వరిని వైద్య సిబ్బంది అభినందించారు.

## టన్నెల్‌లోకి కేరళ క్యాడవర్ డాగ్స్

**తరువాయి భాగం:** బృందాలను సొరంగంలోకి పంపి పరిస్థితులను పరిశీలిస్తున్నారు. సహాయక చర్యలను గురువారం సాయంత్రం మినిస్ట్రీ ఫర్ హోం అఫైర్స్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సెక్రటరీ కల్నల్ కీర్తి ప్రతాప్ సింగ్ పర్యవేక్షించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఆయనకు రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కార్యదర్శి అరవింద్‌కుమార్ టన్నెల్‌లో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు.

# త్వరలో దివ్యాంగులకి యూడిఐడి కార్డు జారీ

- ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో అన్ని వసతులు ఏర్పాటు పూర్తి చేయాలి.
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట,విశాలభారతి:**



దివ్యాంగులకి యూడిఐడి కార్డు జారీ కొరకు ప్రభుత్వ హాస్పిటల్ లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ యూడిఐడి పోర్టల్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 2025 నుండి సదరం సర్టిపికెట్ స్థానం లో 21 అంగవైకల్యాలకి సంబంధించి యూనిక్ డిజబులుటి ఐడి కార్డు మంజూరు చేయటం జరుగుతుందని, యూడిఐడి పోర్టల్ లో లబ్ధిదారులు ప్రత్యేక్షంగా గానీ, మీ సేవ ద్వారా గానీ ధరఖాస్తు చేసుకుంటే చీఫ్ మెడికల్ అధికారి లాగిన్ కి వస్తుందని, తదుపరి స్లాట్ బుకింగ్ కి సంబంందించిన వివరాలు మొబైల్ ద్వారా సందేశం లబ్ధిదారులకి పంపటం జరుగుతుందని, తదుపరి అంగవైకల్యం శాతం పరిశీలించి సర్టిపికెట్ ని యూడిఐడి పోర్టల్ లో అప్డేట్ చేసి యూడిఐడి కార్డు లబ్ధిదారుల ఇంటికి స్పీడ్ పోస్ట్ చేయాలని సూచించారు. యూడిఐడి కొరకు కావాల్సిన టెక్నీకల్ సిబ్బంది, మౌళిక వసతులు పది రోజుల్లో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మాత శిశు సంరక్షణ కేంద్రం నందు ఉన్నగైనకాలజీ పోస్ట్ ఆపరేటివ్ వార్డు లో ఉన్న తల్లులకి, బేబీలకు అందిస్తున్న సేవలను సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. ఒపీ, ఐపీ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు కి సంబందించిన రిజిస్టర్లని పరిశీలించారు. సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకి వైద్య సేవలు అందించాలని అన్నారు.

బ్లడ్ బ్యాంక్, మైక్రో బయాలజీ, పాథలాజీ ల్యాబ్ లను,ఫార్మసి స్టోర్ ను పరిశీలించారు.బ్లడ్ యూనిట్ల వివరాలను అడగగా 67 యూనిట్స్ సిద్ధంగా ఉన్నాయన్నారు. బ్లడ్ డోనేషన్ క్యాంపులు నిర్వహించాలన్నారు. ఫార్మసిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని లేని వాటిని ముందుగానే తెప్పించుకోవాలని ఆదేశించారు. జిజిహేచ్ ఆవరణలో నిర్మిస్తున్న నూతన బిల్డింగ్ ని కలెక్టర్ పరిశీలించారు. బిల్డింగ్ ప్లానింగ్ లో ఏమైనా మార్పులు చేర్పులు చేయాలని అనుకుంటే త్వరగా పూర్తి చేయాలని అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమం లో సూపరిటీడెంట్ డాక్టర్ సత్యనారాయణ,ఆర్ యమ్ ఓ జనార్దన్,డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రశాంతి, ఎడి నెహ్రు నాయక్,టి ఎస్ డి యమ్ సి లోహిత్ రెడ్డి,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీసు శాఖకు రెండు నూతన డాగ్స్

- డాగ్ షెల్టర్ రూమ్స్ ప్రారంభించిన జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్.

**సూర్యాపేట,విశాలభారతి:**

సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖకు నూతనంగా ట్రాకర్ లూసీ, ఎక్స్‌ప్లోజీవ్ బ్రూనో అనే రెండు డాగ్స్ ను కేటాయించిన సందర్భంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు నిర్మించిన డాగ్ షెల్టర్ గదులను (జాగిలం గదులు) గురువారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. ముందుగా ఎస్పికి ట్రాకర్ డాగ్ లూసీ పూలబుకే తో స్వాగతం తెలిపింది. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీస్ శాఖ నందు విధుల నిర్వహణ, కేసుల చేదనలో డాగ్స్ (జాగిలం) కు ఒక ప్రత్యేక స్థానం ఉన్నది అన్నారు. చాలా కేసుల్లో నేరస్తులను పసిగట్టుటలో డాగ్స్ బాగా పని చేశాయి, హంటర్, ట్రాకర్, నార్కోటిక్, ఎక్స్‌ప్లోజీవ్ ఇలా 6 విభాగాల్లో శిక్షణ పొందిన డాగ్స్ మనకు ఉన్నాయి అన్నారు.ఇప్పుడు కొత్తగా ట్రాకర్ డాగ్ (పేరు లూసీ) ఇది నేర స్థలంలో లభించే ఆధారాలతో నేరస్తులను గుర్తిస్తుంది, మరో డాగ్ ఎక్స్ ప్లోజివ్ (పేరు బ్రూనో) ఇది పేలుడు సామాగ్రిని గుర్తిస్తుంది అన్నారు. బాగా విధులు నిర్వర్తించాలని డాగ్ స్క్వాడ్ సిబ్బందిని ఆదేశించారు. డాగ్ శిక్షణలో ప్రతిభ చూపిన ప్రశంసా పత్రాలను డాగ్ స్క్వాడ్ సిబ్బందికి అందించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, ఏ ఆర్ డియస్పి నరసింహ చారి,ఆర్ ఐ లు నారాయణ రాజు, నరసింహ, డాగ్ స్క్వాడ్ ఆర్ఎస్ఐ రాజశేఖర్,ఆర్ఎస్ఐ లు సురేష్, కె .అశోక్, ఎం.అశోక్, రెహమాన్, మహేష్, ఏ ఆర్ సిబ్బంది ఉన్నారు.



## ఘనంగా నిమ్మల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

- సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్

**సూర్యాపేట,విశాలభారతి:**

తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకులు, సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ సూర్యాపేట రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేకును కట్ చేసి నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ని శాలువతో సన్మానించి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా పంతంగి వీరస్వామి గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో సూర్యాపేట జిల్లాలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. మచ్చలేని నాయకుడుగా సూర్యాపేట జిల్లాలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని చెప్పారు. మంత్రి జగదీష్ రెడ్డి సహకారంతో సూర్యాపేట జిల్లా మాజీ గ్రంథాలయం సంస్థ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించడం తో పాటు టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకుడు అని కొనియాడారు. భవిష్యత్తులో కూడా శ్రీనివాస్ గౌడ్ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఇప్పటికే రియల్ ఎస్టేట్ వ్యాపార రంగం అసోసియేషన్ సంఘానికి జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఆటో యూనియన్, ఎన్నో కార్మిక రంగాల సంఘాలకు గౌరవ అధ్యక్షుడిగా ఉంటూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పరితపిస్తున్న వ్యక్తి శ్రీనివాస్ గౌడ్ అని కొనియాడారు. శ్రీనివాస్ గౌడ్ నివాసంలో ఆయనను తన రియల్ ఎస్టేట్ సభ్యులతో కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా లైన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ కుమ్మరి కుంట్ల లింగయ్య, సూర్యాపేట పట్టణ రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్,రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి,జిల్లా గౌరవ అధ్యక్షులు దేవత్ కిషన్ నాయక్, జిల్లా కోశాధికారి పాల సైదులు, పట్టేటి కిరణ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎలుగూరీ రమా కిరణ్, ఆకుల మారయ్య గౌడ్, అయితే గాని మల్లయ్య గౌడ్, ఖమ్మంపాటి అంజయ్య గౌడ్, సారగండ్ల కోటేష్,బిల్డర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జానయ్య, అమరవాది శ్రావణ్,నిమ్మల శ్రీకాంత్, ఎరుకల సైదులు,బోమ్మగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపొందడంతో బీజెపి సంబరాలు

- రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టుడే
- బీజెపి మండలాధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

బీజేపీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీగా చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపొందడంతో టాపాకాయలు పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. నరేందర్ రెడ్డి ఓటమికి మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యత వహించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక ఎలక్షన్లలో కూడా సేమ్ సీన్ రిపీట్ అవుతుందని అన్నారు. మల్క కొమురయ్య, చిన్నమైల్ అంజిరెడ్డిని గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్, దొంగల కొమురయ్య, గండు సారయ్య, మాచర్ల కుమారస్వామి, ఊసకోయిల కిషన్, అంబీర్ కవిత, దొంగల వేణు, బొజ్జపురి పృథ్వీరాజ్, దొంగల రాణా ప్రతాప్, కంకల సదానందం, లక్కిరెడ్డి మల్లారెడ్డి, అయిత సాయి తేజ, బొల్లంపల్లి శ్యామ్, కాలేరు వికాస్, సింగం రాజేందర్, చొప్పరి నవీన్, గద్ద రాజేందర్, బైక్అని అఖిల్, సిద్ధమల్ల రమేష్, వేముల ప్రసాద్, ఆవుల శ్రీనివాస్, మొండెడ్ల ఉదయ్, తాళ్లపల్లి రవిచంద్, జనగాని కుమారస్వామి, చార్మిత, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం

- చిగురుమామిడి లో బీజేపీ సంబరాలు

**విశాలభారతి,చిగురుమామిడి:**

కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించడంతో చిగురుమామిడి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరైయ్యారు ఈ సంధర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ బీజేపీ పార్టీకి ఓటు వేసి ఆదరించిన చిగురుమామిడి మండల పట్టభద్రుల కు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ గెలుపులో క్రియాశిలకంగా పనిచేసిన మండల బీజేపీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ విచ్చలవిడిగా డబ్బులు పంచి ప్రలోభ పెట్టాలని చూసిన కానీ పట్టభద్రుల బీజేపీ పార్టీకే పట్టం కట్టారనీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను ప్రజలు తిరస్కరించి నరేంద్ర మోడీ పాలనను విశ్వశిస్తున్నారని తెలంగాణలో రానున్నది డబుల్ ఇంజన్ సర్కారేనని తెలిపారు. గెలిచిన రెండు ఎమ్మెల్సి ఎన్నికలకు గత నెల రోజులుగా కరీంనగర్ కేంద్రంగా కర్త కర్మ క్రియ అన్ని తానై కార్యకర్తలకు ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేసి నూతన ఉత్తేజాన్నినింపిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ మాజీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ అచ్చ రవీందర్ గునుకూల మధుసూదన్ రెడ్డి తాజా మాజీ ఉప సర్పంచ్ బుద్దర్తి మహేందర్ కంది శంకర్ గర్థసు సతీష్ లొకిని ఆంజనేయులు పేందోట రఘునాథ్ చారీ పడాల శ్రీనివాస్ బుర్ర శ్రీనివాస్ గొల్లపల్లి సదాచారి సంధవేణి బాలయ్య చెరకు రాజయ్య నక్క రాజేందర్ సతీష్ గుళ్ళ సంతోష్ ఆరేళ్ల శ్రీనివాస్ కానవేణి రజనీకాంత్ బండి సందీప్ సిద్దెంకి అనిల్ కోయాడ నాగర్జున బాయిని సందీప్ జూపాక రాకేష్ శరత్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం శక్తిపై ఎదగాలి

- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్.

**సూర్యాపేట,విశాలభారతి:**

యువత ఉద్యోగాల కొరకు ఎదురు చూడకుండా స్వయం శక్తితో ఎదగాలని జిల్లా టిఆర్ఎస్ నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రాఫికో ఇంటీరియర్ షాపును ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఈ అదునాతన యుగంలో ప్రపంచమంతా అత్యంత స్పీడుగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పట్టణాల్లో గృహాలను అందంగా వారికి తగ్గట్టుగా పలు రకాల వసతులతో గృహంలో కిచెన్ లో గాని ఇతర రూమ్స్, హాస్పిటల్స్, షాపింగ్, పార్టీషియన్స్ తో పాటు గృహపకరణాలు వాడుతున్నారని, ఎక్కడో హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లకుండా సూర్యాపేట పట్టణంలోని ఇలాంటి షాపులు నిర్వహించడం సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు శుభ పరిణామం అన్నారు ఈషాప్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు రఫిక్, నాయకులు మీలా వంశీ, బిక్కు మల్ల కృష్ణ , బజ్జూర్ శ్రీనివాస్ జూలకంటి నాగరాజు,బెజగం ఫణి, యామ సందీప్, కుక్కడుపు బిక్షం, కళ్యాణ్, తండు వేణు,తుంగతుర్తి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీదే అధికారం

- ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్
- ఎమ్మెల్సీ గెలుపు సందర్భంగా బిజెపి ర్యాలీ

**విశాలభారతి,ఎల్కతుర్తి**

రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీదే అధికారమని ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. రెండు ఎంఎల్సిలు గెలిచిన సందర్భంగా గురువారం ఎల్కతుర్తి మండలంలోని బిజెపి కార్యకర్తల సంబరాలు అంబరాన్ని అంటాయి.గురువారం ఎల్కతుర్తిలో మండలంలోని ప్రతి ఊరిలో మండలం మొత్తం తిరిగి రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బిజెపి నాయకులు అంతా కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోడీకి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు బురుగుల రామారావు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
07.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com

vishalabharathi Telugu Daily





## లేఅవుట్ రెగ్యులరైజేషన్ సద్వినియోగం చేసుకోండి

తొర్రూర్, విశాలభారతి:

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ ఆదేశానుసారం పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శాంతి కుమార్ ఆధ్వర్యంలో లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్) అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లా డిపిఆర్ఓ పసునూరి రాజేంద్రప్రసాద్,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రమేష్ హాజరయ్యారు .ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్ మాట్లాడుతూ..లేఅవుట్ రెగ్యులరైజేషన్ చేసుకోవడానికి 10,300 దరఖాస్తులు వచ్చాయని అందులో 4728 మంది పేమెంట్స్ కు అప్రూవల్ చేసుకున్నారని 52 మంది ఫీజు చెల్లించి ప్రొసీడింగ్ లెటర్ తీసుకున్నారని అన్నారు. స్థిరాస్తి యజమానులు తమ రిజిస్ట్రేషన్ వేల్యూషన్ పై 14శాతం చెల్లించి 25 శాతం ప్రభుత్వ ఇచ్చిన మినహాయింపు రాయితీతో తమ ప్లాటును కానీ స్థిరాస్తిని కానీ రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు ప్రభుత్వం బంపర్ ఆఫర్ ఇచ్చిందని వారు అన్నారు. కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్,మహబూబాబాద్ డిపిఆర్ఓ రాజేందర్ ప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రమేష్, ఎల్ఆర్ఎస్ బాధితులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు విశాలభారతి:

మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో వనం లింగయ్య ముదిరాజ్ కుమార్తె పావణ లక్ష్మణ్ గార్ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట ప్రభాకర్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందుల సత్యం మాజీ ఎంపీటీసీ పోలగోని సైదులు ఈద శరత్ బాబు మాజీ ఉపసర్పంచ్ జంగిలి సాంబయ్య బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఏరుకొండ శ్రీను గురుపాదం మారగోని అంజయ్య కట్కూరి శంకర్ లింగయ్య హరిబాబు తదితరులు పాల్గొన్నారు

# ముద్ర లోన్ పేరిట సైబర్ మోసం

- సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తుగడ
- లోన్ ఇస్తామని రూ. 45,490 కొట్టేసిన వైనం
- యాచారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితుడు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి;

ముద్ర రుణాల పేరుతో మోసపోతున్న వారి సంఖ్య ఇటీవల పెరుగుతోంది. దారిద్ర్యరేఖకు దిగువన వుండి చిన్నపాటి వ్యాపారాలు చేసుకునేవారు తమ వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం ముద్ర రుణాలను మంజూరు చేస్తోంది.దీనికోసం బ్యాంకుకు ఎలాంటి గ్యారంటీఇవ్వాల్సిన




అవసరం లేకపోవడంతో చిరు వ్యాపారులకు ఉపయోగపడుతోంది.అయితేకొంతమందికి దీనిపై అవగాహన లేక సైబర్నేరగాళ్ల వలకు చిక్కుతున్నారు. ముద్ర రుణం పొందేందుకు అర్హులంటూ కొంతమంది సెల్ఫోన్లకు సైబర్ నేరగాళ్లు మెసేజ్లు పంపిస్తున్నారు. సైబర్ మోసగాళ్ళ చేతిలో ఓ వ్యక్తి మోసపోయిన ఘటన గురువారం యాచారం మండలం లోని గున్గల్ గ్రామంలో చోటుచేసుకుంది. యాచారం సీఐ ఏ. జగదీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం
గున్గల్ గ్రామానికి చెందిన రామన్న (37) కు గత నెల 4న ఒక గుర్తు తెలియని వ్యక్తి నుండి ఫోన్ వచ్చింది. నీకు ముద్రలోను రూ. 5 లక్షల సాంక్షన్ అయ్యిందని, పలు డాక్యుమెంట్లతో పాటు పలు రకాల ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపాడు. లోను కావాలంటే తాను చెప్పిన నెంబర్ కు ఫోన్ పే చేయాలని ఇలా చేసిన వెంటనే లోన్ సాంక్షన్ చేస్తామని చెప్పడంతో అతని మాటలు నమ్మి విడతలవారీగా రూ. 45,490 ఫోన్ పే స్కానర్ కు డబ్బులు పంపించాడు. ఈ విషయంపై తెలిసిన వారిని అడిగగా తాను మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించగా బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

- బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదు
- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. గురువారం శారదా నగర్ కాలనీలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనిలోని పలువురు చెత్తాచెదారాన్ని స్వచ్ఛ ఆటో వెయ్యకుండా బహిరంగ ప్రదేశాలలో వేస్తున్నారని ఫిర్యాదు చేయడంతో కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి చెత్తాచెదారాన్ని ఎవరు స్వచ్ఛ ఆటోలో వెయ్యకుండా పెనాల్టీ విధించాలని తెలిపారు. అదేవిధంగా కాలనీలోని పలు వీధుల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో తరచూ డ్రైనేజీ పొంగి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ కాలనీవాసుల అవస్థలు తెలిపారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత భూగర్భ డ్రైనేజీ సిబ్బందితో ఫోన్ లో మాట్లాడి మరల కాలనీ వాసులకి ఎలాంటి భూగర్భ డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సెన్సర్ బోర్డు సభ్యులు Dr. అప్పారావు , బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి , బీజేపీ నాయకులు మధు , మరియు కాలనీవాసులు నర్సింహా రావు, బాల కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్ పై ఘోర రోడ్డు ప్రమాదం

- మొక్కలకు నీరు పోస్తున్న ట్యాంకర్ ను ఢీ కొట్టిన కారు
- ఇద్దరు అక్కడికక్కడే మృతి మరొకరికి తీవ్ర గాయాలు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:



రంగారెడ్డి జిల్లా రావిర్యాల ఎగ్జిట్ 13 వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపైన మొక్కలకు నీరు పోస్తున్న నీళ్ల ట్యాంకర్ ను వేగంగా వస్తున్న బ్రేజా కారు వెనక నుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టర్ మెన్, కారులో ఉన్న ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై ఆదిబట్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతి చెందిన వారిలో ఒకరు నాగర్ కర్నల్ జిల్లా చిన్నోనిబాయి మండలం బెక్కం గ్రామానికి చెందిన బత్తిని కృష్ణ రెడ్డి కాగా మరొకరు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొంగరకలన్ గ్రామానికి చెందిన చెనమోని రాములు (ఓఆర్ఆర్ పై చెట్లకు నీళ్ళను పట్టుకున్న వ్యక్తి)గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



## యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి,విశాలభారతి:

వినియోగదారులకు కల్తీ లేని స్వచ్ఛమైన పాలను అందించాలన్న ఉద్దేశంతో రాజేందర్ కృష్ణ నూతనంగా ఏర్పాటు చేసిన పాల కేంద్రంలోని సేవలను కాలనీ ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు పేర్కొన్నారు. బాలనగర్ డివిజన్ కు చెందిన బిజెపి నాయకుడు రాజేంద్ర కృష్ణ 'గోకుల్ పాల' కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వడ్డేపల్లి రాజేశ్వర రావు హాజరై ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా రాజేశ్వరరావును బిజెపి నాయకుడు రాజేందర్ కృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన పాలను అందించి వారి మన్నలను పొందినప్పుడే వ్యాపార మరింత అభివృద్ధి చెందుతుందని రాజేశ్వరరావు తెలిపారు. ఈ రోజుల్లో ఎక్కడ చూసినా కల్తీ పాలు అమ్ముతున్న తరుణంలో గోపాలకృష్ణ బాలనగర్ డివిజన్ ప్రజలకు స్వచ్ఛమైన పాలు అందించడం హర్షనీయమన్నారు. యువత ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లోని ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఎంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, డివిజన్ సీనియర్ నాయకులు రమేష్, లక్ష్మణ్, శ్రీశైలం, డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ కుమార్, మహిళా మోర్చా నాయకులు శివరంజని ,వాణి నాయుడు, రూప, డివిజన్ నాయకులు నరేందర్ గౌడ్, పాశం శ్రీనివాస్, సిద్ధు ,గణేష్ ,సమంత్ గౌడ్ పాల్గొన్నారు.




## ఇన్స్పైర్ అవార్డుకి ఎంపికైన సింగరేణి పాఠశాల విద్యార్థి

మణుగూరు, విశాలభారతి:

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చే నిర్వహించే సైన్స్ ఇన్స్పైర్ మానక్ అవార్డు 2024 25వ సంవత్సరంలో సింగరేణి ఉన్నత పాఠశాల పీవీ కాలనీ మణుగూరు విద్యార్థి ఎస్ డి .ఇంతియాజ్ ఇంక్ ఫ్రమ్ స్మోక్ అనే అంశానికి గాను ఎంపికయ్యాడు. రాష్ట్ర ప్రభుత్వం వారిచే ఇవ్వబడే 10 వేల రూపాయలు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్ట్స్, వర్కింగ్ మోడల్స్ తయారుచేసి రాబోయే సంవత్సరంలో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ప్రదర్శించడానికి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎస్.రమేష్, ప్రధానోపాధ్యాయురాలు ఈ జీ. స్వరూప రాణి సెలెక్ట్ కాబడిన విద్యార్థి ఎస్ డి. ఇంతియాజ్ ను, మరియు గైడ్ చేసిన ఉపాధ్యాయురాలు మమతని అభినందించారు.

## పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు

- టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్

కూకట్ పల్లి,విశాలభారతి:



గత రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం విద్యార్థి దశ నుంచే ఎన్ఎస్యుఐ లో యువజన కాంగ్రెస్ పార్టీలో పార్టీ పిలుపుతో అనేక కార్యక్రమాలను విజయవంతం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసినందుకు రానున్న రోజుల్లో నామినేటెడ్ పదవి తనకే ఇవ్వాలంటూ జిట్ట సునీల్ యాదవ్ తెలంగాణ పిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని కోరారు. ఈ సందర్భంగా జిట్ట సునీల్ యాదవ్ గాంధీభవన్లో మహేష్ గౌడ్ కు తన రాజకీయ బయోడేటాను సమర్పించారు. ఈ సందర్భంగా జిట్ట సునీల్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం గత 20 ఏళ్ళుగా పార్టీ మారకుండా వినయ విధేయతతో ఉంటూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో నామినేటెడ్ పదవి తనకే ఇవ్వాలంటూ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ని కోరారు.





## వివాహిత, తన కూతురు అదృశ్యం

పెద్ద అంబర్పేట్, విశాలభారతి:

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి రావినారాయణరెడ్డి కాలనీకి చెందిన వివాహిత,తన కూతురు బుధవారం రాత్రి అదృశ్యమైనట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే రావి నారాయణరెడ్డి కాలనీ, గుంటూరుకి చెందిన గుమ్మడి ఆశ భర్త స్వామి వయసు 35 సంవత్సరాలు వృత్తిరీత్యా లేబర్ పనిచేసుకునేవారు. ఆమెకు 2010 సంవత్సరంలో వివాహం జరిగి ఇద్దరు కూతుర్లు వైష్ణవి, నికితలు ఉన్నారు. గుమ్మడి ఆశ ఇంస్టాగ్రామ్ లో చాటింగ్ చేస్తుందని తన భర్త గుమ్మడి స్వామి ప్రశ్నించాడు. దాంతో భార్యాభర్తల మధ్య గొడవ మొదలైందని గుమ్మడి స్వామి తన భార్యను తీసుకుని తన చెల్లి అయిన రజిత వాళ్ళ ఇంటి వద్ద అంజనాద్రి నగర్ కి తీసుకువెళ్లడం జరిగింది.అక్కడ గుమ్మడి ఆశను మరియు తన కూతుర్లను అక్కడే రజిత దగ్గర ఉంచి గుమ్మడి స్వామి తిరిగి రవి నారాయణ రెడ్డి కాలనీకి వెళ్లారు. రాత్రి 9.30 నిమిషాలకు రజిత అన్న స్వామికి ఫోన్ చేసి గుమ్మడి ఆశ తన కూతురు నికితను తీసుకొని రావి నారాయణరెడ్డి కాలనీకి వెళుతున్నానని చెప్పి బయలుదేరిందని చెప్పింది. కానీ ఆశ ,నికిత కాలనీకి రాకపోవడంతో వారిద్దరి గురించి చుట్టుపక్కల ప్రాంతాల్లో మరియు తెలిసిన వాళ్ల దగ్గరికి వెళ్లి వెతికిన ఎటువంటి ఆచూకీ లభించలేదని ఉమ్మడి స్వామి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదును కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు



## మెస్ బిల్స్ మాఫీ కై వీసీ ఛాంబర్లో ధర్నా

విశాలభారతి, ఓయూ:

ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్డీ విద్యను అభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థులు గురువారం పరిపాలన భవన్ లోని వీసీ ఛాంబర్ లో ధర్నా నిర్వహించారు. విద్యార్థుల నుండి అక్రమంగా మెస్ బిల్లు వసూలు చేయడానికి వ్యతిరేకంగా దివ్యాంగులు ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయమై ఓయూ వీసీని పలుమార్లు కలిసి తమ సమస్యను విన్నవించిన పట్టించుకోవటం లేదని ఇక గత్యంతరం లేక ధర్నా చేపట్టినట్లు చెప్పారు. ఈ ధర్నాలో దివ్యాంగ నాయకులు బాణాల వెంకటయ్య, పల్స ఆంజనేయులు, బయ్యా నాగరాజు, కుర్మయ్య, బానోతు నరేష్, పాండురంగ, చింపిరిజెట్టి రాజు, బండి శ్రీను, వెంకన్న విద్యార్థులు పాల్గొన్నారు.

ఓపెన్ ప్లాట్లలో పెద్ద ఎత్తున

## ఎగిసి పడిన మంటలు

- స్థానికుల, సిబ్బంది సహాయంతో మంటలను అదుపు చేసిన ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్
- ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగలేదు

పెద్ద అంబర్పేట్ ,విశాలభారతి:



హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కళానగర్ రోడ్డులోని ఓపెన్ ప్లాట్లలో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయాయి. దీంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురై స్థానిక పోలీస్ స్టేషన్ సిఐ నాగరాజుకి సమాచారం అందించడంతో హుటాహుటిన తమ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని ఎగిసిపడుతున్న మంటలను తమ సిబ్బంది మరియు స్థానికుల సహాయంతో మంటలను అదుపు చేశారు. ఎలాంటి ప్రాణ నష్టంకానీ ఆస్తి నష్టంకానీ జరగలేదని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించి ఉంటారని ఆయన పేర్కొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
07.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
5
vishalabharathi Telugu Daily
GENERAL NEWS



# తెలంగాణలో బిజెపి పాగా వేయడం ఖాయం

**తొర్రూరు, విశాలభారతి:**

తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండింటిలో బిజెపి ఎమ్మెల్సీల ఘనవిజయాన్ని పురస్కరించుకొని తొర్రూరు అర్బన్ రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో తొర్రూరు ఆర్&బి సెంటర్ లో బాణసంచ కాల్చి డప్పులతో విజయోత్సవాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శ్రీమాన్ జిల్లా కార్యదర్శి కొలుపు శంకర్ లు మాట్లాడుతూ మూడు స్థానాల్లో రెండింటిలో బిజెపి విజయం సాధించి విజయబావుటా ఎగురవేసిందని తెలంగాణాలో ఇదే పరంపర కొనసాగిస్తూ రాబోయే స్థానిక సంస్థలు మున్సిపల్ ఎన్నికలతో పాటు అసెంబ్లీ లో బిజెపి పాగా వేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ అధ్యక్షత వహించగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్ రూరల్ మండలం అధ్యక్షుడు బిజెపి గట్టు రాంబాబు,బిజెపి జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు,మంగళ పల్లి యాకయ్య, దేవరకొండ విష్ణువర్ధన్,కొండ యాకయ్య గడ్డల శేఖర్,చెన్నోజు విజయ్ కుమార్,గుండా సురేష్,గట్ల భరత్,నూకల నవీన్,జలగం రవి పప్పిశెట్టి సంతోష్,కుమ్మరికుంట్ల శివ ప్రసాద్ కట్టొజు భాస్కరచారి నర్కుటి చలపతి,తేజస్, బండి శ్రీను,మహేష్,ధరవత్ రాజశేఖర్ జగదీశ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీపాల్ రెడ్డి గెలుపు ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి నాంది

**తొర్రూరు, విశాలభారతి:**

నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూటీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి గెలుపొందడంతో తొర్రూరు డివిజన్ కేంద్రంలో పీఆర్టీయూటీ ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సంబరాలు జరుపుకు న్నారు. టపాసులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మిర్యాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఉపా ధ్యాయ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి గెలుపు ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి నాంది అన్నారు. పెండింగ్ డీఏలు, సీపీ ఎస్ రద్దు, ఆరోగ్యకార్డులు, గురుకుల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో ద్వారా వేతనాలు, ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సీఆర్టీలకు, కేజీబీవీ, సమగ్రశిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ మొదలగు సమస్యల పరిష్కారానికి శాసన మండలిలో ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జినుగ విప్లవ్ రెడ్డి, పులి ముత్తిలింగం మరియు డివిజన్ లోని ఇతర మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్త నర్సింహారెడ్డి,శ్రీనివాస రెడ్డి, ఎర్ర పూర్ణ చందర్,సంజీవ గంగిశెట్టి రమేష్ కుమార్, వెలిదే సురేష్,గొడిశాల రఘు, పెరుమాండ్ల రమేష్ రాష్ట్ర బాధ్యులు దుబ్బాక శ్రీధర్ రెడ్డి, మద్ది లింగమూర్తి, చీకటి వెంకన్న,భూసాని సోమయ్య,యస్. ప్రభాకర్ రెడ్డి,రాం మోహన్ రెడ్డి,కొండం నర్సింహారెడ్డి, కొల్లూరు అశోక్, గునిగంటి శ్రీనివాస్,దర్గా హుస్సేన్, గుర్రం వెంకన్న, చంద్ర శేఖర్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# యువత అడుగులు కమలం వైపు

- చల్ల శ్రీలతరెడ్డి

**గరిడేపల్లి, విశాలభారతి:**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం పై నమ్మకంతో గరిడేపల్లి మండలం వెల్దండ గ్రామ యువకులు సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. బీజేపీలో చేరిన యువతకు ఎమ్మెల్సీ విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా గరిడేపల్లిలో కాషాయ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, యువత బీజేపీలో చేరుతున్నారని, అధికార పార్టీ చేస్తున్న అవినీతి, దోపిడీ పాలనకు వ్యతిరేకంగా రాబోయే రోజులలో మరింత మంది భారతీయ జనతా పార్టీలోకి చేరడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ గరిడేపల్లి మండల అధ్యక్షుడు కుక్కడకు వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాలనీల్లో సమస్యలపై సమీక్షా సమావేశం

- అధికారులతో చర్చించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**


హయత్ నగర్ డివిజన్ లో కాలనీల్లో ఉన్న సమస్యలపై అధికారులతో చర్చించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి. గురువారం డివిజన్ లోని బ్లడ్ బ్యాంక్ కాలనీ లో పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ సదుపాయం, మంచి నీటి పైప్ లైన్ సదుపాయం లేకపోవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీవాసులతో కలిసి జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ని వారి కార్యాలయంలో కలసి సమస్యను వివరించి వీలైనంత త్వరగా కాలనీవాసుల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు జనరల్ మేనేజర్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ యొక్క సమీక్ష సమావేశంలో బ్లడ్ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి లక్ష్మారెడ్డి పాలెం సూర్య వంశీ కాలనీ దగ్గర యోయో హోటల్ పక్కన ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు కాలనీవాసులు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చనిపోయిన వ్యక్తి వయసు దాదాపు 40 సంవత్సరాలు ఉన్నట్లు అతను బ్లూ మరియు వైట్ లైన్స్ గల షార్ట్ లైట్ పింక్ షర్ట్ దుస్తులు వేసుకొని ఉన్నాడని ఇతన్ని చూడడానికి బిచ్చగాడుల కనిపిస్తున్నట్లు పేర్కొన్నారు గుర్తుతెలియని మగ వ్యక్తి మరణం పై కేసు నమోదు చేసి మృతదేహంను ఉస్మానియా హాస్పిటల్ మార్చురికి తరలించినట్లు తెలిపారు.





# 8 నుండి వెలిమెలలో శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాలు

- మూడు రోజుల పాటు ఉత్సవాలు
- ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

**పటాన్ చెరు,విశాలభారతి**





సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల గ్రామంలో శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు ఈ నెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు జరగనున్నాయి. మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్లు ఒగ్గు సుచరిత కొమరయ్య, పట్లోళ్ల రవీందర్ రెడ్డి అధ్వర్యంలో ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.ఆలయ చరిత్ర విషయానికి వస్తే సుమారు 8 దశాబ్దాల క్రితం గ్రామానికి వలస వచ్చిన వెంకన్న అనే అనంత స్వామి భక్తుడు గ్రామంలో ప్రజలకు విద్యాబుద్ధులు నేర్పుతూ వారిని ప్రయోజకులుగా చేశాడని, వెంకన్న కృషి ఫలితంగానే వెలిమెల గ్రామ ప్రజలు ఉన్నత పదవులు అనుభవిస్తున్నారని స్థానికుల విశ్వాసం. అనంత పద్మనాభ స్వామి భక్తుడైన వెంకన్న ప్రతి సంవత్సరం వికారాబాద్ లోని అనంతగిరి కొండల్లో జరిగే శ్రీ లక్ష్మి అనంత పద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాలకు వెళ్లేవాడు. వృద్ధాప్యంతో బ్రహ్మోత్సవాలకు వెళ్లలేని స్థితికి వెంకన్న చేరుకోవడంతో గ్రామంలోని అనంతపద్మనాభ స్వామి ఆలయ నిర్మాణానికి పూనుకున్నాడు. గ్రామస్తుల సహకారంతో మూలవిరాట్ ప్రతిష్టించి బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. అప్పటి నుంచి గ్రామ ప్రజలు ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని తీర్మానం చేసుకున్నారు. దీంతో వెలిమెల అనంతపద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాలు ఉమ్మడి మెదక్ జిల్లా, రంగారెడ్డి హైదరాబాద్, జిల్లాలో ప్రసిద్ధిగాంచాయి. వెలిమల గ్రామస్తులు ప్రపంచంలో ఎక్కడ ఉన్న ఉత్సవాలకు విధిగా హాజరవుతారు. బ్రహ్మోత్సవాలు నిర్వహించే మూడు రోజులు గ్రామం భక్తులతో కళకళలాడుతది. బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరవుతారు.

**ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి...**

**- తాజా మాజీ కౌన్సిలర్లు ఒగ్గు సుచరిత కొమరయ్య**

**- పట్లోళ్ల రవీందర్ రెడ్డి**

వెలిమెల గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో శనివారం నుంచి నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు భారీగా ఏర్పాటు చేస్తున్నామని మాజీ కౌన్సిలర్లు సుచరిత కొమరయ్య, రవీందర్ రెడ్డిలు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. స్వామివారి కల్యాణం తిలకించడానికి భక్తులకు పటాన్ చెరు బస్సు డిపో నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దీవెనలు పొంది, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు పేర్కొన్నారు.



# ఐఎన్ టియుసి అధ్యక్షులుగా కర్క నాగరాజు నియామకం

- నియామక పత్రాన్ని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, విశాలభారతి:**

మూసాపేట్ కు చెందిన హెచ్.ఏ.ల్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్న కర్క నాగరాజు ను కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులుగా నియమించారు. ఈ నియామక పత్రాన్ని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కర్క నాగరాజుకి అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పి.జె.ఆర్ ను ఆదర్శనంగా తీసుకుని ముందుకు వెళ్తున్న యువ కార్మిక నాయకులు కర్క నాగరాజుకి పార్టీ తరపున, నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని బండి రమేష్ పేర్కొన్నారు. అనంతరం కర్క నాగరాజు మాట్లాడుతూ నా పై నమ్మకం తో ఐ.యన్.టి.యు.సి కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించిన బండి రమేష్ కి జాతీయ ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డి కి, జాతీయ కార్యదర్శి ఆర్. ప్రకాష్ గౌడ్ కి, మేడ్చల్ జిల్లా ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కూన భరత్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పెంటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పరెడ్డి,వైస్ చైర్మన్ ప్రకాష్, మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,అనిల్, అరుణ్కుమార్, హెచ్.ఏ.ల్ యూనియన్ నాయకులు సిబ్గ తుల్లాహ్, శ్రీకాంత్, వెంకటపతి,అబ్దుల్ షకూర్, కృష్ణా, నాగార్జున, బాలరాజ్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.



# నవోదయ విద్యాలయానికి స్థల పరిశీలన

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

**గరిడేపల్లి, విశాలభారతి:**

మండుటెండలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ ప్రాంతాన్ని, నవోదయ విద్యాల యం కొరకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్. గురువారం మధ్యాహ్నం 1:00 నుండి 3 గంటల వరకు మండుటెండలో రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ గడ్డిపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 57ను పరిశీలించారు. అన్ని హంగులతో ప్రభుత్వం 20 ఎకరాలలో నూతనంగా నిర్మించ దాల్చిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని టెండరు ప్రక్రియ, నవోదయ విద్యాలయం కొరకు 30 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ తేజస్ పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ రేషన్షియల్ స్కూల్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు అనుకూల వాతావరణం తదితరాంశాలను పరిశీలించారు. టిడబ్ల్యూఐడీసీ ఇంజనీర్ అధికారి రమేష్ ను సమగ్ర వివరాలతో నివేదిక పంపాలని రెసిడెన్షియల్ స్కూలుకు మంచి రహదారి నిర్మాణానికి వివరాలు పంపాలని, ఈఈ రమేష్ కు తెలిపారు నవోదయ విద్యాలయానికి 30 ఎకరాల స్థల సేకరణ పనులు జరుగుతున్నావని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు టెండర్ ప్రక్రియలో ఉన్నావని రెసిడెన్షియల్ స్కూలుకు గడ్డిపల్లి నుండి పొలాల మధ్యలో ఉన్న రోడ్డును అలాగే చిన్న గార కుంట తండా నుండి ఉన్న రోడ్డుని కలెక్టర్ రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు, తాసిల్దార్ కవిత, సర్వేయర్ భాస్కర్, ఆర్ ఐ రాంబాబు, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
07.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# ప్రొఫెసర్ పుల్లయ్యకు ఆల్ ఇండియా రిటైర్డ్ లెక్చరర్స్ అసోసియేషన్ లైఫ్ టైం అచీవ్మెంట్

**సికింద్రాబాద్, విశాలభారతి:**

ప్రొఫెసర్ ఏపూరి పుల్లయ్యకు ఆల్ ఇండియా రిటైర్డ్ లెక్చరర్స్ అసోసియేషన్ వారు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏపూరి పుల్లయ్య ను పలువురు ఘనంగా సన్మానిచ్చారు. గంగపుత్ర స్థానిక సంఘం నాయకులు సన్మానించారు.ప్రొఫెసర్ పుల్లయ్య ఎంతో కష్టనష్టాలకు తట్టుకొని ఈ స్థాయికి చేరుకోవడం నిజంగా ఆదర్శనీయం అని పలువురు కొనియాడారు.పుల్లయ్య సమాజంలో చేస్తున్నటు వంటి సేవలకు ప్రత్యేకించి గంగపుత్రులకు అందిస్తున్నటు వంటి సేవ కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గంగపుత్ర యువత వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని వక్తలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేశ బోయిన రఘు, గౌరవ అధ్యక్షుడు కర్మ కొండ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పూస రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు వంగల సుధాకర్, ప్రచార కార్యదర్శి ముద్రగడ శివప్రసాద్, ప్రచార కార్యదర్శి కర్మకొండ విశాల్, గంగపుత్ర సొసైటీ అధ్యక్షులు కట్కూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ ఉద్యమకారుల జేఏసి డిమాండ్

**సికింద్రాబాద్, విశాలభారతి :**

తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి ,సీనియర్ జర్నలిస్ట్ షోయబ్ ఉల్లాఖాన్, జేఏసీ సెక్రటరీ జనరల్ టీ ప్రఫుల్ రాం రెడ్డిలు డిమాండ్ చేశారు. బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో ది గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డే సందర్భంగా తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం కే రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం విస్మరించిందని, రేవంత్ ప్రభుత్వం వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో లాఠీలు, తూటాలను లెక్క చేయకుండా జర్నలిస్ట్ లు కవరేజ్ చేశారాని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు లక్ష్మికాంతం, చర్చల చంద్రన్న ప్రసాద్,డోలక్ యాదగిరి, పెద్ద యాదగిరి,అంజలి, జర్నలిస్టులు పి కరుణాకర్, బి శ్రీనివాస్, నర్సింహా, అఖిలేష్, మద్దెర్ల కిరణ్, సత్యం, గణేష్, శేఖర్,అనిల్, శ్రీధర్, మహబూబ్,రహీమ్, విజయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.





# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వెల్లువ

- పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు
- మున్సిపాలిటీల్లోనే అత్యధిక సంఖ్యలో దరఖాస్తులు
- ఈ నెల 31వ తేదీలోపు చెల్లిస్తే 25% నగదు మినహాయింపు
- ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరిన కమిషనర్ రవీందర్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్ , విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అక్రమ లేఔట్లలో ప్లాట్ లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) ను పారదర్శకంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుందని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ ప్రజలను అక్రమ లేఔట్ ప్లాట్ల యజమానులకు ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని 2020 సంవత్సరంలో వెయ్యి రూపాయలు రుసుము చెల్లించి ఎల్ఆర్ఎస్ కొరకు రిజిస్టర్ చేసుకున్న ప్లాట్ల యజమానులు అనుమాతులేని లేఅవుట్ల లోని ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకొనుట కొరకు తెలంగాణ ప్రభుత్వం 2025 సంవత్సరం మార్చి 31 వరకు అవకాశం కల్పించింది. అనుమతి లేని లేఔట్లలో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి మిగతా కాని వాటిని కూడా సబ్ రిజిస్టర్ వారి కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ తో పాటు ఎల్ఆర్ఎస్ రుసుమును కూడా చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని 2020లో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలో42 వేల పైచిలుకు దరఖాస్తులు చేసుకున్నారు,ఇందులో ఎల్ఆర్ఎస్ ను క్రమబద్ధీకరణ చేసుకోవడం కొరకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించేందుకు ఇరిగేషన్ మున్సిపల్ అధికారులు రిజిస్ట్రేషన్ అధికారులతో కలిసి పరిశీలించనున్నారు, ఎలాంటి అక్రమాలు జరగకుండా కట్టడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరితాగతిన ఎల్ఆర్ఎస్ స్కీం ను పూర్తి చేసి ముగించాలని అధికారులకు సూచించారు, ఈ అవకాశం మార్చి 31 తేదీ లోపల ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించే వారికి మాత్రం 25% శాతం రాయితీ కూడా కలిగిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని కావున ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందచేసిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు,విశాలభారతి**

ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ కి చెందిన వికాస్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన 80 వేల రూపాయల విలువైన ఎల్ఓసి నీ వికాస్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అందచేశారు.





# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ఎదగాలి

- ఏవిఎన్ ఇంజినీరింగ్ కళాశాలలో రుద్రసంధాన్ 2025
- జాతీయ స్థాయి సాంకేతిక మరియు క్రీడా పోటీలు
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి , ఏవీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డా.నాగేశ్వర రెడ్డి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని చేరుకోవడానికి కృషి చేయాలని శాసనమండలి సభ్యుడు,ఏవీఎన్ కళాశాల చైర్మన్ ఏవీఎన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని ఏవిఎన్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం రుద్రసంధాన్ 2025 సందర్భంగా జాతీయ స్థాయి సాంకేతిక , క్రీడా పోటీలను ఏవిఎన్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ పోటీలలో పలు రాష్ట్రాల సాంకేతిక కళాశాలల నుండి విద్యార్థులు పాల్గొని వారి ఆవిష్కరణలు , క్రీడానైపుణ్యాలని ప్రదర్శించనున్నారని తెలిపారు. కళాశాలలో నూతనంగా నిర్మించిన క్రికెట్ క్రీడ మైదానాన్ని ఏవీఎన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యం, భావవ్యక్తీకరణతోనే అద్భుతమైన అవకాశాలు అందిపుచ్చుకోవచ్చన్నారు. ఇలాంటి ఫెస్ట్ల నిర్వహణతో నూతన ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందన్నారు. ఉన్నత లక్ష్యాలను నెరవేర్చుకునేలా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ఇలాంటి పోటీ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల నైపుణ్యాలు మరియు ఆవిష్కరణలు వెలికి తీయటానికి అవకాశం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. అలాగే యువత క్రమశిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి పెంపొందిచుకోటానికి ఎల్లవేళలా కృషిచేయాలని , తమ సంస్థ ద్వారా ప్రతిభావంతమైన విద్యార్థులకు ప్రతి యేటా స్కాలర్ షిప్స్ అందచేస్తునట్లు తెలిపారు. అనంతరం కళాశాల సెక్రటరీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలలో పాల్గొనటానికి వచ్చిన వివిధ రాష్ట్రాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని వారి నైపుణ్యాలు ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

* ఏవిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డా.నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకి అందిస్తున్న సదుపాయాలు ప్రపంచస్థాయిలో పోటీ పడే విధంగా వున్న శిక్షణ గురించి వివరించారు. రెండువేలకి పైగా విద్యార్థులు పాల్గొంటున్న ఈ పోటీలలో అందరికి సకల సదుపాయాలు కళాశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.అబ్దుల్ నబి , ఏ.ఓ డా. సుధీర్ రెడ్డి, కార్యక్రమ కన్వీనర్ డా. సురేష్ ,కో కన్వీనర్లు డా. జయరాం,రమేష్ బాబు , కోఆర్డినేటర్లు డా. మధు, డా. హరి బాబు,వివిధ విభాగాల అధిపతులు ,ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరయ్యారు.




# డ్రాఫ్ట్ జీఓలను వెంటనే సవరించాలి

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు
- కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- మార్చి 1 నుండి 7వ తేదీ వరకు పారిశ్రామిక ప్రాంతాలలో ప్రచార కార్యక్రమాలు
- ఈ నెల 7న కలెక్టరేట్, కమిషనర్ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలు

**పటాన్ చెరు,విశాలభారతి**

ప్రభుత్వం విడుదల చేసిన డ్రాఫ్ట్ జీఓలను వెంటనే సవరించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పటాన్ చెరు డివిజన్ సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం చుక్కా రాములు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లలో కనీస వేతనాల డ్రాఫ్ట్ జీవోలను విడుదల చేసిందన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన డ్రాఫ్ట్ జీవోలను వెంటనే సవరించి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను చైతన్య వంతం చేయడం కోసం మార్చి ఒకటి నుండి ఏడవ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక ప్రాంతాలు, పరిశ్రమ కార్మికులతో పాటు బిల్డింగ్, కన్స్ట్రక్షన్ ట్రాన్స్పోర్ట్ ఇతర కార్మికులను చైతన్యవంతం చేయడం కోసం ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య దాదాపు కోటి 20 లక్షల మంది ఉన్నారని, కార్మికుల వేతనాల పెంపుదల కోసం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జీవోలను సవరించాలని ఉన్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పరిశ్రమల యాజమాన్యాలకు లాభం చేకూరుస్తున్నారే తప్ప కార్మికులకు మాత్రం వేతనాలు పెంచడం లేదని విమర్శించారు. కనీస వేతనాల సలహా మండలిలో సిఐటియుకు ప్రాతినిధ్యం కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత ధోరణి వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు కార్మికుల పట్ల చిత్త శుద్ధి లేదని, బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల వేతనాలు సంక్షేమం కార్మిక చట్టాలపై తీవ్రమైన దాడి జరుగుతుందని అన్నారు. అందుకోసం కార్మికులను మరింత చైతన్య పరచడం కోసం సిఐటియు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఏడవ తేదీన కలెక్టరేట్. కమిషనర్ కార్యాలయాల వద్ద జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గం డిమాండ్స్ సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.పాండురంగారెడ్డి, బి.నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మని రాజు, శ్రీధర్, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, అశోక్, రామచందర్, రామచంద్ర మూర్తి, నారాయణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# జెడ్పిహెచ్ఎస్ పెంచికల్ దిన్నెకు ఆర్థిక సహకారం

**నేరేడుచర్ల, విశాలభారతి:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె పూర్వ విద్యార్థి, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి, పెంచికల్ దిన్నె గ్రామ వాస్తవ్యులు నిమ్మల పాండురంగయ్య తన అర్ధాంగి అయిన కీర్తిశేషులు నిమ్మల ఝాన్సీలక్ష్మి జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికలదిన్నె కు 10,016 రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాసరావు, పాండురంగయ్య గకి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని, ప్రభుత్వ పాఠశాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అందరూ కలిసి అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి . రాఘవరెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, కె.ఆర్. శ్యాంసుందర్రావు, కె.యాదయ్య, ఎస్.అనిల్ కుమార్, డి.ఏసుపాదం, బి.లింగయ్య పాల్గొన్నారు.

# వైద్య వృత్తిని సేవాభావంతో నిర్వర్తించాలి

- డీఎంహెచ్ ఓ డాక్టర్ మురళీధర్

**తొర్రూర్, విశాలభారతి:**



ప్రజల ఆరోగ్యాలను కాపాడే వైద్యులు రోగులపాలిటీ దైవంతో సమానం కాబట్టి అలాంటి వైద్య వృత్తిని సేవా భావంతో నిర్వర్తించాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు, తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ముఖ్య క్లినిక్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై క్లినిక్ ను ప్రారంభించారు, అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ప్రైవేట్ వైద్యులు గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక పరిస్థితులను గమనించి వైద్యం చేయాలని సూచించారు, అనంతరం డాక్టర్ బచ్చు చందు కృష్ణ మాట్లాడుతూ హనుమకొండ నందు గల ముత్య కిడ్నీ సెంటర్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ యజమాన్యంతో తొర్రూర్ లో ప్రజలకు అధునాతనమైన వైద్య సేవలు అందించుటకు ముత్య క్లినిక్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు,పేద ప్రజలకు తక్కువ ఫీజుతో వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ముత్య క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలుపుతూ,అన్ని వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారని పేర్కొంటూ తొర్రూర్ పట్టణ, మండల కేంద్రానికి సంబంధించిన ప్రజలు మా సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక.బచ్చు మురళీకృష్ణ. డాక్టర్ కిరణ్ కుమార్. డాక్టర్ సందీప్.విటల్ కృష్ణ. క్లినిక్ ఇంచార్జి లెగల వెంకటరెడ్డి. డి సి ఐ సి డాక్టర్ వింజమూరి సుధాకర్.డాక్టర్ సింధు.శ్రీనాథ్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# కియరా ఔట్

బాలీవుడ్, టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్ గా ఓ వెలుగు వెలుగుతోంది కియరా అద్వాణీ. ప్రస్తుతం వరుస సినిమాల్లో నటిస్తూ బిజీ బిజీగా ఉంది. వార్ 2, టాక్సిక్ లాంటి భారీ పాన్ ఇండియా చిత్రాల్లో కియరా నటిస్తోంది. రణ్ వీర్ డాన్ 3లోను నటించాల్సి ఉంది. ధూమ్ 4, శక్తి షాలిని లాంటి సినిమాల్లోను కియరా కథానాయికగా నటిస్తుందని కథనాలొస్తున్నాయి. ఇలాంటి సమయంలో సిద్ధార్థ్ మల్హోత్రా- కియరా జంట తమ మొదటి బిడ్డను ఆశిస్తున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటన తర్వాత పరిస్థితులు మారిపోయాయి. కియారా ఇప్పుడు తన వ్యక్తిగత జీవితంపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుంది. పుట్టబోయే బిడ్డకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా శారీరక శ్రమను వదులుకుంటోంది. దీని ఫలితంగా ఫర్హాన్ అక్తర్ `డాన్ 3` నుండి స్నేహపూర్వకంగా నిష్క్రమించింది. చిత్రనిర్మాతలు ఇప్పుడు కొత్త హీరోయిన్ కోసం వెతుకుతున్నారు. తాజాగా అందిన సమాచారం మేరకు.. వార్ 2, టాక్సిక్ చిత్రాలకు సంబంధించిన పెండింగ్ చిత్రీకరణను త్వరగా పూర్తి చేయాలని కియరా నిర్ణయించుకుంది. బ్రేక్ తీసుకునే ముందు ఈ భారీ చిత్రాలను పూర్తి చేయాలని కియరా భావిస్తోంది. అయితే 2026లో ప్రారంభమయ్యే ధూమ్ 4, శక్తి షాలిని లాంటి నెక్ట్స్ లెవల్ చిత్రాల్లోను కియరా నటించేందుకు అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి పెద్ద నిర్ణయం ఏమిటన్నది అభిమానులలో ఉత్సుకతను రేకెత్తిస్తోంది. 2023 ఫిబ్రవరిలో కియారా - సిద్ధార్థ్ జంటకు వివాహమైంది. కియరా గర్భధారణ ప్రకటన అభిమానులలో ఉత్సాహాన్ని పెంచింది. కియరా మామ్ కాబోతున్న శుభసందర్భంపై నెటిజనులలో ఉత్సాహం కనిపించింది. తొలి సంతానం తర్వాత, కొంత గ్యాప్ అనంతరం తిరిగి సినిమాల్లో నటిస్తుందని భావిస్తున్నారు. క్రేజీ ప్రాజెక్ట్ #డాన్ 3లో కియరా స్థానాన్ని రీప్లేస్ చేసేది ఎవరు? అన్నది వేచి చూడాలి. ఫర్హాన్ అక్తర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.



# హిట్ డైరెక్టర్‌తో మిస్టరీ థ్రిల్లర్?



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన కెరీర్‌లో లవ్ డ్రామా, మాస్ కమర్షియల్ సినిమాలతో మంచి హిట్స్ అందుకున్న విషయం తెలిసిందే. ఇక 'ఇస్మార్ట్ శంకర్' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వరుసగా మాస్ సినిమాలతో ప్రయోగాలు చేశాడు. కానీ చివరి కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో నిలవలేదు. అందుకే ఇప్పుడు కథల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. ప్రస్తుతం రామ్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి తో హిట్ అందుకున్న మహేష్ బాబు దర్శకత్వంలో ఒక డిఫరెంట్ లవ్ డ్రామాలో నటిస్తున్నాడు. మళ్లీ తన లవ్ ఎనర్జీ చూపించబోతున్నారు. అదే సమయంలో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. కొత్త దర్శకుడితో కాకుండా, ఇప్పటికే తన స్టైల్‌ను ప్రూవ్ చేసుకున్న టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలనుతో ఒక థ్రిల్లర్ ప్రాజెక్ట్ చేయాలని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆలోచన చేస్తున్నట్లు టాక్. ఇప్పటికే శైలేష్ కొలను 'హిట్' ఫ్రాంచైజీతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. నాని హీరోగా 'హిట్ 3' తెరకెక్కిస్తుండగా, ఆ సినిమా తర్వాత రామ్‌తో థ్రిల్లర్ ప్రాజెక్ట్ చేయాలని సితార నిర్మాణ సంస్థ ప్రయత్నాలు చేస్తోంది. ఈ కథ పూర్తిగా కొత్తగా ఉండేలా ఉండబోతోందట. రామ్ ఇంతవరకు నటించిన సినిమాల కంటే ఇది పూర్తిగా డిఫరెంట్ జానర్‌లో ఉండబోతుందని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటి వరకు రామ్ ఎక్కువగా యాక్షన్, రొమాంటిక్ కథలతో వచ్చారు. కానీ కథను ప్రధానంగా నడిపించే ఓ మిస్టరీ థ్రిల్లర్‌లో నటించడమే ఆయన కొత్త ప్రయోగమని చెప్పొచ్చు. ఈ సినిమాలో కథ కీలకమైనది, పాత్రలకు బలమైన స్కోప్ ఉంటుందని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. కథకు న్యాయం చేసేందుకు శైలేష్ ఇప్పటికే ఇదివరకే స్క్రిప్ట్ మొదలుపెట్టినట్లు టాక్. ఈ ప్రాజెక్ట్ రూపం దాల్చితే, రామ్ కెరీర్‌లో ఇది ఒక డిఫరెంట్ హిట్ గా నిలవనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రాకపోయినా, సితార నాగవంశీ శైలేష్, రామ్ కాంబినేషన్‌ను సెటిల్ చేయడానికి చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

# కత్తి లాంటి జాన్వీ



ఎన్టీఆర్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ దేవర పార్ట్ 1 కమర్షియల్‌గా బిగ్ హిట్ కొట్టింది. కానీ సీక్వెల్ అయిన దేవర 2 తెరకెక్కుతుందా లేదా అనే విషయంలో మాత్రం ఇంకా క్లారిటీ రాలేదు. మేకర్స్ అధికారికంగా ఎలాంటి అప్డేట్ ఇవ్వకపోయినప్పటికీ, కొరటాల శివ మాత్రం పార్ట్ 2 స్క్రిప్ట్‌పై వర్క్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ భారీ అంచనాలతో ఎదురుచూస్తున్నారు. దేవర 2 వస్తే, ఆమె పాత్ర మరింతగా బలంగా కనిపించే ఛాన్స్ ఉందని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. ఇక జాన్వీ బర్త్‌డే సందర్భంగా దేవర టీమ్ రిలీజ్ చేసిన ఒక పోస్టర్ ఇప్పుడు వైరల్ అవుతోంది. నోట్లో కత్తిను పట్టుకుని, భుజంపై చేపను వేసుకుని ఉన్న లుక్ ఆమె పాత్రలో ఓ వైల్డ్ టచ్ ఉందని చెబుతోంది. ఇక జాన్వీ మరోవైపు రామ్ చరణ్, బుచ్చిబాబు సనా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న RC16 చిత్రంలో కూడా లీడ్ రోల్ పోషిస్తోంది.ఈ సినిమాలో ఆమె పాత్ర పవర్‌ఫుల్‌గా ఉంటుందని టాక్. దేవర లాంటి పిరియాడిక్ బ్యాక్‌డ్రాప్ నుంచి స్పోర్ట్స్ డ్రామా జానర్‌లోకి అడుగుపెడుతూ, జాన్వీ ఇప్పుడు వరుసగా తెలుగు సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంటోంది. దేవర 1 కమర్షియల్ సక్సెస్ అయిన తర్వాత, దేవర 2 పవర్ఫుల్ స్క్రిప్ట్ తో వస్తే జాన్వీ దశ తిరిగినట్లే. మొత్తానికి దేవర 2 అఫీషియల్ ఎనౌన్స్‌మెంట్ రాకపోయినా, తంగం పాత్రతో మేకర్స్ సౌండ్ చేసిన విధానం వైరల్ అవుతోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.